


జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
# మహబూబ్‌నగర్
## నాగర్‌కర్నూల్ వనపర్తి జోగులాంబ నారాయణపేట
బుధవారం 30 జూలై 2025 | పేజీలు : 10




# వన మహోత్సవ లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలి

వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలను నాటేందుకు నిర్దేశించిన లక్ష్యాలను చేరేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరం నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తో కలిసి ఎంపిడిఓ లు, ఎం.పి.ఓ లతోడడి.పి.ఎం., ఏ పి.ఎం.లు, సంబంధిత అధికారులతో నిర్వహించిన వెబెక్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గుంతలను నిర్దేశించిన లక్ష్యం ప్రకారం తీయాలని, వచ్చే వారంలోపు మొక్కలు నాటడం పూర్తి చేయాలని. మండలంలోని ఒక పాఠశాలను ఎంపీడీవోలు ఎంపిక చేసుకొని అక్కడ న్యూట్రి గార్డెన్ కోసం నిర్దేశించిన మొక్కలను నాటాలని, న్యూట్రి గార్డెన్ మోడల్ స్కూల్ గా పాఠశాలను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

## విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- భవిష్యత్ మార్గాలకు విద్యార్థిదశే కీలకం
- ఉన్నత చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారించాలి
- పీఎం శ్రీ బెస్ట్ పాఠశాలగా చిట్యాల ఎంజెపి గురుకుల పాఠశాల ఎంపిక
- శిలాఫలకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



# చిగురిస్తున్న ఆశలు..

**మహబూబ్‌నగర్ - కొల్లాపూర్**

శ్రీశైలం జల విద్యుత్తు ప్రాజెక్టు నిర్మాణంలో ఎన్నో కుటుంబాల త్యాగాలున్నాయి. ఇప్పటికీ వారి జీవితాల్లో వెలుగులు ప్రసరించడంలేదు. నిర్మాణ సమయంలో పాలకులు ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు నెరవేర్చకపోవడంతో ఏళ్లుగా నిరీక్షిస్తున్నారు. 1963లో శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొల్లాపూర్, వనపర్తి, అలంపూర్ తదితర ప్రాంతాల్లోని కృష్ణానది తీరం వెంట 65 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. లక్షల ఎకరాల సాగుభూములు, పురాతన ఆలయాలు, ఎన్నో మధుర జ్ఞాపకాలు కాలగర్భంలో కలిసిపోయాయి. వేలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. తీర గ్రామాల ప్రజలు కొందరు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లగా.. మరికొందరు తీరంలోని ఎగువ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పాటు చేసుకున్నారు. భూములు కోల్పోయి ఉపాధి కరవై.. ఎన్నో వ్యయప్రయాసాలు ఎదుర్కొన్నారు. 1986లో సీఎం ఎన్టీఆర్ జీఓ నంబరు 98ను జారీ చేశారు. - మిగతా2లో



# మహిళల ఆర్థిక అభివృద్దే ప్రభుత్వం లక్ష్యం

- ప్రభుత్వ పథకాలు మహిళల పేర్లతో అమలు
- నారాయణపేట,మక్తల్ నాకు రెండు కళ్ళు

రాష్ట్ర పశుసంవర్ధక,డైరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి

# పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ :** 18 నెలల కాలంలో హాస్టల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి40 శాతం డైట్, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిల పెంపు.వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా వసతి గృహ హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్.పేద విద్యార్థులకు మెరుగైన విద్య, అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యతా లక్ష్యంగా పని చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో పిఎం ఉషా పథకం క్రింద 9 కోట్ల 20 లక్షల నిధులతో మహిళా వసతి గృహము హాస్టల్ భవనం నిర్మాణం కి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత తొలిసారి అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పర్యటించిన సందర్భంగా బాలికలు హాస్టల్ వసతి లేక పడుతున్న ఇబ్బందులను గమనించి సీఎం దృష్టికి తీసుకుని వెళ్ళానని అన్నారు. విద్య పట్ల ప్రభుత్వానికి ఉన్న ప్రాముఖ్యత, పేదలు చదువుకునే పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తూ పనిచేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం హాస్టల్ నిర్మాణానికి 10 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. 2005 సంవత్సరంలో అగ్రహారం డిగ్రీ కళాశాలలో సైన్స్ వింగ్ ఏర్పాటు కోసం అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి సహకారంతో ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు. హాస్టల్ వసతి కారణంగా ఎక్కువమంది బాలికలు ఉన్నత చదువులు చదువుకుంటారని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు.రెసిడెన్షియల్ విద్యార్థులు చదువుకునే పేద పిల్లల కోసం ప్రజా ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంచామని అన్నారు. పేద పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని లక్ష్యంతో కామన్ డైట్ మేన్యూ ప్రవేశ పెట్టామని అన్నారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ. నాగ పంచమి రోజు పీఎం ఉష పథకం క్రింద 9 కోట్ల 20 లక్షల రూపాయలతో అగ్రహారం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద బాలికల వద్ద గృహ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 18 నెలల కాలంలో ఈ భవన నిర్మాణ పనులు పూర్తి చేసి విద్యార్థినులకు అందుబాటులో ఉంచుతామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు స్థానిక నాయకులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లాలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన మంత్రి గడ్డం వివేక్

**సిద్దిపేట :** మంత్రి గడ్డం వివేక్ సిద్దిపేట జిల్లాలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా ఇన్చార్జి కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగర్వాల్, సిద్దిపేట ఆర్డీవో సదానందం, డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మం వివేక్ వెంకటస్వామి కామెంట్స్:10 సంవత్సరాలుగా రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులకోసం ఎదురు చూస్తున్నారు.ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజలకు ఎలా సేవచ్చేయాలనే అలోచించి ప్రజా ఉపయోగ కార్యక్రమాలను ప్రవేశపెట్టారు. దానిలో ఒకటి కొత్త రేషన్ కార్డుల పంపిణీ.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రేషన్ కార్డులను ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం అందిస్తుంది సిద్దిపేట అర్బన్ మరియు రూరల్ మండలాలకు దాదాపు 10 వేల కార్డులు అందిస్తున్నాము. జిల్లా వ్యాప్తంగా పాత రేషన్ కార్డుల్లో లబ్ధిదారుల చేర్పులు, మరియు కొత్త కార్డులు కలిపి 52 వేల మందికి అదనంగా లబ్ధి చేకూరుతుంది. గతంలో ప్రభుత్వం పంపిణీ చేసిన దొడ్డు బియ్యంను లబ్ధిదారులు వాడలేదు కానీ పేద ప్రజలకు రుచికరమైన పౌష్టికహారం అందించాలినే ఉద్దేశంతో రేవంత్ రెడ్డి సర్కారు రేషన్ కార్ల ద్వారా ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 9 వేల కోట్ల రూపాయలను సన్నబియ్యం పథకం అమలు కోసం ఖర్చు చేసింది. సిద్దిపేట నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినాము. జిల్లాకు మొత్తం 10 వేల ఇండ్లకు పైగా మంజూరు చేసాము.

## విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- భవిష్యత్ మార్గాలకు విద్యార్థిదశే కీలకం
- ఉన్నత చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారించాలి
- పీఎం శ్రీ బెస్ట్ పాఠశాలగా చిట్యాల ఎంజెపి గురుకుల పాఠశాల ఎంపిక
- శిలాఫలకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జులై 29 (ప్రజా జ్యోతి):** వనపర్తి మండలం చిట్యాల లో గల మహాత్మ జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల పీఎం శ్రీ నిర్వహణలో జాతీయస్థాయిలో బెస్ట్ పాఠశాలగా గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మంగళవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు. ఎడ్యుకేషనల్ పాలసీ ఐదో వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమై పోయిందని నేను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థను పూర్తిస్థాయిలో పటిష్ట పరుస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో మునిపెన్నడూ లేని విధంగా పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు నెలరోజుల ముందే పాఠశాలలకు చేరాయన్నారు. అదేవిధంగా వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు 40 శాతం మెస్ ఛార్జీలు పెంచి విద్యార్థుల ఇబ్బందులను తొలగించిందని ఎమ్మెల్యే తెలిపారు. “పీఎం శ్రీ “పాఠశాల నిర్వహణలో జాతీయస్థాయిలోనే మంచి గుర్తింపు పొందేందుకు కృషిచేసిన పాఠశాల ఆయన ప్రశంసించారు. పాఠశాల సమస్యలను పరిష్కరిస్తామని అత్యవసరంగా రోడ్డు నిర్మాణాన్ని చేపడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డీఈఓ అబ్దుల్ గని, పాఠశాల ప్రిన్సిపాల్ గురువయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవి కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిచరణ్ రెడ్డి, రఘుపతిరావు, బి కృష్ణ, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, నాగవరం యాదయ్య, వాల్య నాయక్, ఎత్తుం రవికుమార్, కర్ణాకర్, వెంకటేష్,కుమార్, నరసింహ, తోట రాము తదితరులు పాల్గొన్నారు.

## చిగురిస్తున్న ఆశలు..

-మొదటిపేజీ తరువాయి

నిర్వాసితులకు ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని నాడు ఉత్తర్వులు జారీ చేశారు. వేలాదిగా నిర్వాసితులుంటే వందల్లో మాత్రమే ఉద్యోగ అవకాశాలు కల్పించారు. కొందరు కోర్టుకు వెళ్లి దక్కించుకున్నారు. మిగతా వారికి దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఎదురుచూపే మిగిలింది. ఉమ్మడి జిల్లాలో 1.10 లక్షల ఎకరాలు భూమి కోల్పోగా.. దాదాపు 12 వేల కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. 2009లో 105, 2013లో 95 మందిని ప్రభుత్వ నియామకాల్లో ఎంపిక చేశారు. అందులో కొందరు ఔట్సోర్సింగ్లోనే ఉన్నారు. గత ప్రభుత్వంలో 2023లో 2 వేల మందితో జాబితా సిద్ధం చేసినా అమలుకు నోచుకోలేదు. శ్రీశైలం ప్రాజెక్టులతోపాటు కేఎల్ఐ, పాలమూరు-రంగారెడ్డి, మిషన్ భగీరథ, మినీ ఎత్తిపోతల పథకాల్లోనూ తీరప్రాంత వాసులు భూముల్ని కోల్పోయారు.తమకు తగిన న్యాయం జరగలేదని ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కౌకుంట్ల మండలం లో పర్యటించిన కలెక్టర్

లి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడి కేంద్రం లను తనిఖీ చేసిన కలెక్టర్



**మహబూబ్ నగర్ జూలై 29 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి లబ్ధిదారులకు తెలిపారు. కౌకుంట్ల మండలం తిరుమలాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. గ్రామంలో 56 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారు.ఎన్ని చదరపు అడుగులలో నిర్మిస్తున్నారు. ఇంటి నిర్మాణం కు ఎంత ఖర్చు అవుతుందని అడిగారు. మేస్త్రీ కి ఎంత చెల్లిస్తున్నారు. ఇసుక సరఫరాకు ట్రాక్టర్, లేబర్ కు ఎంత చెల్లిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ లెవల్ పూర్తయిన వారు పిల్లర్ లు వేసి త్వరగా స్లాబ్ లెవల్ పూర్తి చేయాలన్నారు. డబ్బులు విషయంలో లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని వివిధ దశలో పనులు పూర్తి చేసిన వెంటనే మీ అకౌంటులలో డబ్బులు జమ అవుతాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం అవసరమైన మెటీరియల్ ను తక్కువ ధరకు ఇచ్చేందుకు మండలాల్లో షాపుల యాజమాన్యులతో ,మేస్త్రీలు తక్కువ ధరకు చేసేందుకు మండలాల వారీగా కమిటీలు వేశామని అన్ని సదుపాయాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుంటూ ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. గ్రామం లో ఫీవర్ సర్వే చేస్తున్నారా అని అడిగారు. గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు.గత సంవత్సరం ఎంత మంది విద్యార్థులు ఉన్నారు. ఈ సంవత్సరం ఎంత మంది విద్యార్థులు ఉన్నారు? కలెక్టర్ అడిగారు. గత సంవత్సరం 39 మంది ఉన్నారని, ఈ సంవత్సరం 36 మంది ఉన్నారని పాఠశాల హెచ్.ఎం.తెలిపారు. గత సంవత్సరం కంటే ఎందుకు కంటే ఎందుకు తగ్గారు కారణాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలపై,బోధన పై విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలని కోరారు. రెండవ తరగతి విద్యార్థులను పఠనా సామర్థ్యాలు పరిశీలించారు.5 వ తరగతి లోకి వెళ్లి విద్యార్థులను బ్లాక్ బోర్డు పై ఇంగ్లీష్ పదాలు చదివించారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలో విద్యార్థులకు శ్రద్ధగా బోధించాలని అన్నారు. 5 వ తరగతి లో వాటర్ లీకేజి ఉందని తెలుపగా వెంటనే రిపేర్ చేయించాలని పంచాయతీ రాజ్ ఏ ఈ కి తెలిపారు. తర్వాత ఆగంన్ వాడి పూర్వ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి పిల్లలు ఎంత మంది వున్నారు అని అడిగారు. 20 మంది పిల్లలు, ఆరుగురు గర్భిణీలు ఉన్నారని తెలిపారు. పిల్లలకు గుడ్లు పెట్టారా అని అడిగారు. అంగన్ వాడి కేంద్రంలో పౌష్టిక ఆహారం అందించాలని, పిల్లల బరువు, ఎత్తు పర్యవేక్షించాలని అన్నారు. కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# యువత ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ)లో చేరాలి

-నమోదుకు ఈనెల 31 చివరి గడువు

-అదనపు కలెక్టర్ దేవ సహాయం



**నాగర్ కర్నూల్ : జూలై 29 ప్రజా జ్యోతి** ప్రపంచ స్థాయి నైపుణ్యంతో రాణించేలా యువత ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐ టి ఐ) లో చేరాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ దేవవాసహాయం అన్నారు.జిల్లాలోని కల్వకుర్తి, మన్ననూర్ లో ఉన్న ఐటీఐ,(ఏ.టీ.సీ) అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాల్లో ప్రవేశాల కోసం కలెక్టరేట్లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్ పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలోని మన్ననూరు, కల్వకుర్తి పట్టణంలోని ఐటీఐలలో 2025-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఐటీఐలు టెక్నాలజీ హబ్లుగా మారిపోయాయని, అత్యాధునిక మౌలిక వసతులు,ప్రపంచ స్థాయి ల్యాబ్లు,టాటా టెక్నాలజీస్ సహకారం,ప్రముఖ ఇండస్ట్రీల భాగస్వామ్యంతో నైపుణ్యంతో కూడిన శిక్షణనందించి,యువత భవిష్యత్తును తీర్చిదిద్దే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లకు మంచి నైపుణ్య శిక్షకు యువత నమోదు కావాలని, జిల్లా లోని కల్వకుర్తి లో 172 సీట్లు, మన్ననూర్ లో 172 సీట్ల ఏటీసీ కోర్సులకు దరఖాస్తులు ఆన్ లైన్ లో కొనసాగుతున్నాయని, ఐటిఐ కోర్సులకు కల్వకుర్తి ఐటిఐలో 80 సీట్లు, మన్ననూరు ఐటీఐ లో 112 సీట్లు ఖాళీలుగా ఉన్నాయని జిల్లాలోని యువతీ, యువకులు తమ నైపుణ్యాలను, నాణ్యతలను పెంపొందించుకునేందుకు ఇదొక సదవకాశమని, 10వ, తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులని అన్నారు. -ఏటీసీలు, ఐటీఐల్లో కోర్సులు:: తొలిదశలో 6 కోర్సులునిర్వహిస్తున్నారని వీటిలో ఇంజినీరింగ్, డిజైన్ టెక్నీషియన్ ఏడాది కోర్సు కు 20 సీట్లు,మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమిషన్ కోర్సుకు 40,ఇండస్ట్రీయల్ రోబోటిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ 40,వర్చువల్ వెరిఫైర్ డిజైన్ (ఎఫ్ఎం) రెండేళ్ల కోర్సు కు 24,మెకానిక్,ఎలక్ట్రిక్ వెహికిల్ రెండేళ్ల కోర్సుకు 24,సీఎన్సీ మెకానికల్ కు 24 సీట్లు, వీటితోపాటు ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, మోటార్ మెకానిక్, డీజిల్ మెకానిక్,టర్నర్,కోపా (కంప్యూటర్ ఆపరేటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్) మెషినిస్ట్, ఇన్స్ట్రుమెంట్ మెకానిక్, డ్రాఫ్ట్స్మన్ సివిల్, ఎలక్ట్రానిక్ మెకానిక్ డ్రాఫ్ట్స్మన్, మెకానిక్, వెల్డర్, సానిటరీ ఇన్స్పెక్టర్, కట్టింగ్, డ్రెస్ మేకింగ్ కోర్సులు కూడా అందిస్తున్నారని,రెండోదశ సీట్ల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వగా ఈ నెల 31 వరకు గడువువిదరి ఉందని, సెప్టెంబరు నుంచి క్లాస్సు ప్రారంభం కానున్నాయన్నారు.అడ్మిషన్ల నమోదు కోసం వెబ్సైట్ ద్వారా అడ్మిషన్ల ప్రక్రియ మరియు ఇతర వివరాలను తెలుసుకోవచ్చని నమోదుప్రక్రియను చేపట్టేందుకు జిల్లాలో కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీ-జి.ఏ.టీ.ఈ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, కన్వీనర్ మన్ననూర్ ఐటీఐ ప్రిన్సిపల్ యస్. పి.లక్ష్మన్ స్వామి, ఐటీఐ కల్వకుర్తి ప్రిన్సిపల్ జి.జయమ్మ,జిల్లా ఉపాధి కల్పనాధికారి, బి.రాఘవేంద్ర సింగ్,కార్మిక శాఖ అధికారి జె.రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ఆటపాటలతో అంగన్ వాడి ల్లో విద్యా బోధన

– జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారిణి జరీనా బేగం



**మహబూబ్ నగర్ జూలై 29 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** అంగన్ వాడి కేంద్రాల్లో చిన్నారులకు ఆట, పాటలు, అనుకరణతో విద్యాబోధన అందిస్తున్నామని జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారిణి జరీనా బేగం అన్నారు. జిల్లా కేంద్రంలోని అల్మాస్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం అంగన్ వాడి టీచర్లకు ప్రీస్కూల్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆట. పాటలు, కథ, సృజనాత్మకత, శాస్త్రీయ పరిజ్ఞానం, సమయపాలన ప్రకారం అంగన్ వాడి కేంద్రాల్లో చేర్పించే విధానంపై శిక్షణ అందజేశారు. ఆమె మాట్లాడుతూ అమ్మబడి తర్వాత మలిబడి అంగన్ వాడి కేంద్రాలు అని అన్నారు. ఈ సమావేశంలో ఇఓ అరుణ, సీడీపీఓ రాధిక, పోషన అభియాన్ నరేందర్, సూపర్ వైజర్లు ప్రసన్న, నాగేశ్వరి, వలీమ్ సుల్తానా, జంగమ్మ, జయప్రద. అలివేల తదితరులు పాల్గొన్నారు.

# కోస్గి ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూలై29:** నారాయణపేట జిల్లా కోస్గి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కొనసాగుతున్న ఇంజనీరింగ్ కళాశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ కళాశాల నిర్వహణ,అడ్మినిస్ట్రేషన్ గురించి ప్రిన్సిపల్ శ్రీనివాసులు,కళాశాల స్టాఫ్ ను అడిగి తెలుసుకున్నారు. ఆ కళాశాల భవనంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలతో పాటు ఇంజనీరింగ్ కళాశాల తరగతులు కూడా కొనసాగుతుండడంతో తరగతి గదుల కొరత ఉందని, అలాగే పూర్తి స్థాయిలో ఫ్యాకల్టీ లేదని ప్రిన్సిపల్ శ్రీనివాసులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అయితే ప్రస్తుతం ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం కొనసాగుతుండగా, మరి కొన్ని రోజులలో రెండో సంవత్సరం తరగతులు కూడా ప్రారంభం కానుండటంతో అదనంగా ఎన్ని గదులు అవసరం అవుతాయని, ల్యాబ్ లు, కంప్యూటర్లు, బాలికల హాస్టల్, ఇతరత్ర సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ తో గంటపాటు చర్చించారు.ప్రస్తుతం ఉన్న తరగతి గదులతో పాటు ఖాళీగా ఉండే గదులను వినియోగించుకునే విషయమై కలెక్టర్ ప్రిన్సిపల్ కు తగు సూచనలు చేశారు.తర్వాత కళాశాలలోని తరగతి గదులను,కంప్యూటర్ ల్యాబ్, ఆడిటోరియం, ఇతర గదులను ఆమె పరిశీలించారు. అనంతరం పట్టణంలోని సర్వే నంబర్ 1737 లో గల 10.08 ఎకరాలలో నిర్మించబోయే ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల స్థలాన్ని, అలాగే సర్వే నంబర్,1809, 1811,1812 గల 7ఎకరాలలో నిర్మించే ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బక్క శ్రీనివాస్,ఎంపీడీవో శ్రీధర్,పంచాయతీరాజ్ డీ ఈ విలోక్, ఆర్ అండ్ బి డీ.ఈ.రాములు తదితరులు పాల్గొన్నారు.

# నిజాలను నిర్భయంగా రాస్తూ సమాజ శ్రేయస్సు కోసం తపన పడే వారే నిజమైన జర్నలిస్టులు

- జర్నలిస్టుల పక్షాన టియుడబ్ల్యూజే (ఐజెయు)
- సమాజ అభివృద్ధి దిశగా వార్తలను రాద్దాం..
- త్వరలోనే ఎమ్మెల్యే మేఘా రెడ్డి చేతుల మీదుగా హెల్త్ ఇన్సూరెన్స్..!
- యూనియన్ లో భారీగా చేరికలు



**వనపర్తి ప్రతినిధి, జూలై 29 (ప్రజా జ్యోతి)** సమాజంలో కొంతమంది వాళ్ళ జర్నలిస్టులు అంటే చులకన భావం ఏర్పడిందని నిజాలను నిర్భయంగా రాస్తూ సమాజ శ్రేయస్సు కోసం తపన పడే వారే నిజమైన జర్నలిస్టులని అలాంటి జర్నలిస్టుల పక్షాన టియుడబ్ల్యూజే (ఐజెయు) జాతీయ, రాష్ట్ర నాయకత్వం ముందుకు సాగుతుందని సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఒక పత్రిక జర్నలిస్టు పికిలి రాము ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్, జిల్లా అధ్యక్షుడు డి. మాధవరావు, జిల్లా కోశాధికారి మన్యం సమక్షంలో వివిధ యూనియన్లకు చెందిన పలు పత్రిక, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు 30 మంది టియుడబ్ల్యూజే (ఐజెయు) యూనియన్ చేరి సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా స్థాయిలో అతి పెద్ద జర్నలిస్టు యూనియన్ టియుడబ్ల్యూజే (ఐజెయు) అని అలాంటి యూనియన్ లో ఎంత పెద్ద ఎత్తున విలేకరులు చేరడం సంతోషకరమని అన్నారు. జర్నలిస్టు వృత్తిలో ఎలాంటి జీతభత్యాలు ఉండవని తమ ఇతర వ్యాపారాలను చేసుకుంటూ సమాజానికి సేవ చేయాలనీ, అక్రమంగా వచ్చే సంపాదన ఆ పూటకు మాత్రమే ఉంటుందని నిజాయితీ గా సంపాదించుకునే పేరు సమాజంలో శాశ్వతంగా ఉంటుందన్నారు. త్వరలోనే ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి చేతుల మీదుగా హెల్త్ ఇన్సూరెన్స్ ఇటీవల వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా మహాసభలు ఘనంగా విజయవంతంగా జరిగాయని సభ విజయవంతం కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా మహాసభ అని ఒక్క పిలుపునిస్తే జిల్లాలోని దాదాపు 300 లకు పైగా జర్నలిస్టులు రావడం జరిగిందన్నారు. మహాసభకు విచ్చేసిన విచ్చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తమ నియోజకవర్గం పరిధిలోని పని చేసే ప్రతి జర్నలిస్టుకు హెల్త్ ఇన్సూరెన్స్ ఇప్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. యూనియన్లకు అతీతంగా ప్రతి ఒక్కరికి హెల్త్ ఇన్సూరెన్స్ ను త్వరలోనే ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇప్పించే విధంగా యూనియన్ కృషి చేస్తుందని అన్నారు. అదేవిదంగా పాన్గల్, వీపనగండ్ల, చిన్నంబావి జర్నలిస్టులకు మంత్రి జూపల్లి కృష్ణా రావుతో అదే విధంగా కొత్త కోట, మదనాపురం జర్నలిస్టులకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, ఆత్మకూరు, అమరచింత జర్నలిస్టులకు మంత్రి వాకిటి శ్రీహరితో ప్రత్యేకంగా మాట్లాడి హెల్త్ ఇన్సూరెన్స్ లతో పాటు ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, పలు కార్పొరేషన్ నిధులను సైతం మంజూరు చేయించే దిశగా మీ అందరి కృషి తోనే ముందుకు సాగడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాధవరావు మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున చేరికలు జరగడం ఆనందంగా వుందని మాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఏ సమస్య వచ్చినా వారి కుటుంబంలోని సభ్యులా ఎల్లప్పుడు అండగా ఉండడంతో పాటు సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామనీ హామీ చ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సూరారం గోపాల్ చారి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, నాయకులు వెంకట్ గౌడ్, పట్టణ అధ్యక్షులు తైలం అరుణ్ రాజ్, రవికాంత్, వహీద్, మహిపాల్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు దాచ హరీష్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు మహేష్ సింగ్, ముంత రవి, ఈశ్వర్, చక్రవర్తి యాదవ్, రఘు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుంది

:ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి




**మల్దకల్ జూలై29(ప్రజా జ్యోతి డివిజన్):**జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని స్థానిక పీ.యం.శ్రీ.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాతీయస్థాయిలో నూతన విద్యా విధానం ప్రవేశపెట్టి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పీ.యం.శ్రీ. పాఠశాలల యందు మల్దకల్ ఉన్నత పాఠశాల జిల్లా స్థాయిలో ఉత్తమ పీ.యం.శ్రీ. పాఠశాల గా ఎంపికైంది. ఈ సందర్భంగా పి.యం.శ్రీ పాఠశాలలను జాతికి అంకితం చేస్తూ జాతీయస్థాయిలో వర్చువల్ మోడ్ లో జరిగిన శిలా ఫలకం ఆవిష్కరణలో భాగంగా మల్దకల్ ఉన్నత పాఠశాలలో జరిగిన శిలా ఫలకం ఆవిష్కరణకు గద్వాల శాసనసభ్యులు శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై,శిలాఫలకం ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమమైన విద్య,నాణ్యమైన విద్య లభిస్తుందని,ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న విద్యా విధానంలో పాఠశాలకు అన్ని సదుపాయాలను సమకూరుస్తున్నాయని, తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని కోరారు. మల్దకల్ పాఠశాల ఉత్తమ పాఠశాలగా ఎన్నికైన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, మండల విద్యాధికారి జి సురేష్, సెక్టోరియల్ అధికారి ఎస్తేర్ రాణి, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులను సీజ్ చేస్తున్న ఆర్టీఏ అధికారులు

-ప్రైవేట్ స్కూల్ బస్సులపైన ప్రత్యేక తనిఖీలు చేపట్టిన జోగులాంబ జిల్లా ఆర్టీఏ అధికారులు




**గద్వాల (ప్రజా జ్యోతి) జులై 29:** స్కూల్ బస్సులను సీజ్ చేస్తున్న ఆర్టీఏ అధికారులు జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గంలో గద్వాల మల్దకల్ ప్రాంతాలలో సుడిగాలి పర్యటన చేస్తూ,బస్సులను తనిఖీలు చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన బస్సులను సీజ్ చేస్తున్న ఆర్టీఏ అధికారులు.స్కూల్ బస్సులు కండిషన్ లేకున్నా,ఫిట్నెస్ లేకుండా మరియు పర్మిషన్ లేకున్నా డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ లేకున్నా రోడ్లపైకి అట్టి వాహనాలు వస్తే అలాగే స్కూల్ బస్ డ్రైవర్లు ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే ఉపేక్షించేదే లేదన్న గద్వాల జిల్లా ఆర్టీఏ అధికారులు.స్కూల్ బస్ తనిఖీలలో భాగంగా విద్యార్థుల యోగక్షేమాలని అడిగి తెలుసుకుంటున్న ఆర్టీఏ అధికారులు రాములు.

## ఈ నెల 31న ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషన్

-కళాశాల ప్రిన్సిపాల్ కె శ్రీనివాసులు



**దామరగిద్ద జూలై 29 (ప్రజా జ్యోతి ):** దామరగిద్ద మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాల దామరగిద్ద నందు 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ బైపిసి ఎమ్ పి సి ప్రథమ సంవత్సరం కొరకు కళాశాలలో నారాయణపేట సమీపంలో ఉన్న సింగారం చౌరస్తా దగ్గర స్పాట్ అడ్మిషన్లు నిర్వహించబ డుతుందని అని కళాశాల ప్రిన్సిపాల్ కె శ్రీనివాసులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం విద్యార్థులు తీసుకొనిరావాల్సిన పత్రాలు 10వ తరగతి పాసైన ఒరిజినల్ సర్టిఫికెట్లు టి సి బోనఫైడ్ క్యాస్ట్ ఇన్కమ్ ఆధార్ కార్డు రేషన్ కార్డు విద్యార్థుల నాలుగు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు రెండు సెట్ల జిరాక్స్ సెట్లు తీసుకొని ఈ నెల 31 న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు నారాయణపేట సమీపంలోని సింగారం చౌరస్తాలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో హాజరు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన ద్యమకారులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి జూలై29:** నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండల బిఆర్ ఎస్ మాజీ అధ్యక్షుడు, ద్యమకారులు జనార్దన్, భారత జాగృతి అధ్యక్షులురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాద్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.కవితను కలిసి పుష్పగుచ్ఛాము అందజేశారు.ఈ కార్యక్రమంలో జనార్దన్, శివశంకర్, రఫీ, వెంకట్

# విద్యార్థులు పెద్ద కలలు కంటూ ప్రతిరోజూ చిన్న ప్రయత్నాలతో ముందడుగేయాలి

:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

మల్దకల్ జూలై29(ప్రజా జ్యోతి ప్రతినిధి):విద్యార్థులు ప్రతిరోజూ క్రమశిక్షణతో తరగతులకు హాజరై,విద్యను అభ్యసిస్తే జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.మంగళవారం మల్దకల్ మండలం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా తరగతి గదులు, పాఠశాల పరిసరాలు,మధ్యాహ్న భోజన సదుపాయం,ఆహార నాణ్యత,సైన్స్ ల్యాబ్ తదితర వసతులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని,ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని అన్నారు.ఇందుకు గాను అవసరమైన వసతులు, ఉపాధ్యాయుల నియామకాలు,నాణ్యమైన బోధన,మౌలిక వసతులు సమకూర్చడం జరుగుతుందన్నారు.విద్యార్థుల పఠన సామర్థ్యం ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు రెగ్యులర్ గా హాజరయ్యేలా చూడాలన్నారు.ఉపాధ్యాయుల బోధనలను విద్యార్థులు శ్రద్ధగా విని,క్రమశిక్షణతో సాధన చేస్తే ఒక సాధారణ విద్యార్థి కూడా ఐఏఎస్ అధికారి,శాస్త్రవేత్త,లేదా సమాజానికి మార్గనిర్దేశకుడిగా 10వ తరగతిలో 104 మంది విద్యార్థులు ఉన్నారని,వారు అందరూ ఉత్తీర్ణులై వంద శాతం ఫలితాలు సాధించాలని అన్నారు.గత సంవత్సరం ఎవరూ ఈ పాఠశాలలో 540కి పైగా మార్కులు సాధించకపోవడం నిరాశ కలిగించిందని,ఈసారి ప్రతి ఒక్కరూ మెరుగైన ఫలితాలతో ఉత్తీర్ణులవ్వాలన్నారు.అత్యుత్తమ మార్కులు సాధించిన వారిని జిల్లా స్థాయి కార్యక్రమాల్లో సత్కరించనున్నట్లు



తెలిపారు.విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న చదవకాశాలను వినియోగించుకొని పక్కా ప్రణాళికతో ముందుకు సగాలన్నారు. ఈ పాఠశాల పీ.యం.శ్రీ పథకానికి ఎంపికైనందున ఆనందంగా ఉందని తెలిపారు.విద్యార్థుల శ్రేయస్సు కోసం అవసరమైన అన్ని వసతులను కల్పిస్తామని సూచించారు.విద్యార్థులు పాఠాలు బాగా అర్థం చేసుకునేలా ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, భోజనం వడ్డించే ముందు,ఆహార నాణ్యతను క్వాలిటీ కమిటీ ద్వారా తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు.గత సంవత్సరం రాష్ట్రంలో 32వ స్థానంలో ఉన్న జిల్లా ఈసారి 23వ స్థానానికి చేరిందని,వచ్చేసారి కనీసం 15వ స్థానాన్ని సాధించాలన్నదే లక్ష్యమన్నారు.అనేక మంది ప్రముఖులు ప్రభుత్వ పాఠశాలల నుంచే ఎదిగారని,గద్వాల్ ప్రభుత్వ బాలుర పాఠశాల నుండి ఉన్నత స్థాయికి చేరినవారు ఉన్నారని కలెక్టర్ పేర్కొన్నారు.విద్యార్థులు పెద్ద కలలు కంటు ప్రతిరోజూ చిన్న ప్రయత్నాలతో ముందడుగేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి సురేష్, కో- ఆర్డినేటర్ ఎస్తర్ రాణి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ పనులను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి


మహబూబ్ నగర్ జూలై 29 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) భూసేకరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇరిగేషన్ ప్రాజెక్టు, రైల్వే డబుల్ లైన్ ప్రాజెక్ట్ ల కొరకు భూసేకరణ సేకరించేందుకు పనులను వేగవంతంగా పూర్తిచేయాలని ఎక్కడ ఎంత భూమి భూసేకరణ చేయాలి, ఎంత భూసేకరణ జరిగింది, అవార్డు పాస్, ఎంత కంపెన్సేషన్ మంజూరు అయ్యాయని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని పనులను, సర్వేలను వేగాంతంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను



కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ఏ.నరసింహా రెడ్డి, ఆర్డీవో నవీన్, ఇరిగేషన్, సర్వే లాండ్ రికార్డు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.రి

# దేవాలయంలో కొనసాగుతున్న భజన..

దేవరకద్ర జూలై 29 ప్రజా జ్యోతి దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా మంగళవారము అఖండ భజన కార్యక్రమం కొనసాగుతున్నది. ప్రతిరోజు స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు సాయంత్రం



ఆరు గంటల నుంచి 9 గంటల వరకు ఆలయంలో భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు నాగరాజు తెలిపారు. 41వ పాటు భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో భజన బృందం సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమల్లో మూడవ గ్రూపులో రోస్టర్ పాయింట్లు ఎక్కువ చేసి మన జాతి విద్యార్థి యువకులకు తీవ్రమైన నష్టం

౦- జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పేట జిల్లా కన్వీనర్ గ్యాంగ్ హనుమంతు



దామరగిద్ద జూలై 29 (ప్రజా జ్యోతి): ఎస్సీ వర్గీకరణ అమలులో మూడవ గ్రూపులో రోస్టర్ పాయింట్లు ఎక్కువ చేసి మన రాష్ట్రం ప్రభుత్వం మన జాతి విద్యార్థి యువకులకు కాలేజీ అడ్మిషన్లు ఉద్యోగ ఉపాధి అవకాశాలలో తీవ్ర నష్టం జరగబోతుందని జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నారాయణపేట జిల్లా కన్వీనర్ గ్యాంగ్ హనుమంతు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామిక పోరాటాలతో మరొకసారి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ తక్షణమే ఉద్యమ కార్యాచరణ చేయవలసిన సమయం ఆసన్నమైనది అన్నారు . మన రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ గత సంవత్సరం మనమందరం ఐక్యమత్యంతో ఉద్యమాలు చేసి మన ఐక్యతను మన బలాన్ని సమాజానికి చూపించాము అని తెలిపారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ విషయాన్ని ఇచ్చిన సూచనలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాటించకుండా కాంగ్రెస్ పార్టీ తన అధికార దాహంతో మన జాతికి తీవ్ర నష్టం చేసిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమల్లో మూడవ గ్రూపులో రోస్టర్ పాయింట్లు ఎక్కువ చేసి మన విద్యార్థి యువకులకు తీవ్రమైన నష్టం వచ్చేటట్లు చేశారని ప్రభుత్వం పై మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సీ వర్గీకరణ ద్వారా చేసిన మూడు గ్రూపులలో రోస్టర్ పాయింట్స్ ను సరి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో ప్రతి జిల్లాలలో ఉన్న మాల సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీతో ఆగస్టు 1వ తేదీన అన్ని జిల్లా కలెక్టర్లకు మరియు నియోజకవర్గాల ఎమ్మెల్యేలక?

## కొత్తపల్లిలో వర్షానికి కూలిన ఇల్లు



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూలై29:గత వారం రోజులుగా కురిసిన ముసురు వర్షాలకు కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన కలాల్ సత్యనారాయణ తండ్రి గోవర్ధన్ గౌడ్ గత కొని సం.లు హైదరాబాద్ కు వెళ్లి జీవనం కొనసాగిస్తున్నాడు.ఈ క్రమంలో శనివారం తన సొంత గ్రామానికి వచ్చి తాళం వేసిన ఇంటిని తెరిచి చూడగా లోపలి బాగం కూలి పోయింది.ఈ విషయమై గ్రామానికి చెందిన పంచాయతి కార్యదర్శికి సమాచారం అందించినట్లు భాదితుడు విలేకరులకు తెలియజేశారు.ఈ విశయంపై స్థానిక తహసిల్దార్ జయరాములును వివరణ కోరగా ఇల్లు కూలిన ప్రదేశానికి మా సిబ్బందిని పంపిస్తానని పంచనామా నిర్వహించి ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు పై అదికారులకు నివేదిక సమర్పిస్తామని తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**కౌకుంట్ల మండలం లో పర్యటించిన కలెక్టర్**

ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడి కేంద్రం లను తనిఖీ చేసిన కలెక్టర్ మహబూబ్ నగర్ జూలై 29 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి లబ్ధిదారులకు తెలిపారు. కౌకుంట్ల మండలం తిరుమలాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. గ్రామంలో 56 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారు. ఎన్ని చదరపు అడుగులలో నిర్మిస్తున్నారు .ఇంటి నిర్మాణం కు ఎంత ఖర్చు అవుతుందని అడిగారు. మేస్త్రీ కి ఎంత చెల్లిస్తున్నారు. ఇసుక సరఫరాకు ట్రాక్టర్, లేబర్ కు ఎంత చెల్లిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ లెవల్ పూర్తయిన వారు పిల్లర్ లు వేసి త్వరగా స్లాబ్ లెవల్ పూర్తి చేయాలన్నారు. డబ్బులు విషయంలో లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని వివిధ దశలో పనులు పూర్తి చేసిన వెంటనే మీ అకౌంటులలో డబ్బులు జమ అవుతాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఇచ్చేందుకు మండలాల్లో షాపుల యాజమాన్యులతో, మేస్త్రీలు తక్కువ ధరకు చేసేందుకు మండలాల వారీగా కమిటీలు వేశామని అన్ని సదుపాయాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుంటూ ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. గ్రామం లో ఫీవర్ సర్వే చేస్తున్నారా అని అడిగారు. గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. గత సంవత్సరం ఎంత మంది విద్యార్థులు ఉన్నారు. ఈ సంవత్సరం ఎంత మంది



విద్యార్థులు ఉన్నారు? కలెక్టర్ అడిగారు. గత సంవత్సరం 39 మంది ఉన్నారని, ఈ సంవత్సరం 36 మంది ఉన్నారని పాఠశాల హెచ్.ఎం.తెలిపారు. గత సంవత్సరం కంటే ఎందుకు కంటే ఎందుకు తగ్గారు కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలపై,బోధన పై విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలని కోరారు. రెండవ తరగతి విద్యార్థులను పఠనా సామర్థ్యాలు పరిశీలించారు. 5 వ తరగతి లోకి వెళ్లి విద్యార్థులను బ్లాక్ బోర్డు పై ఇంగ్లీష్ పదాలు చదివించారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలో విద్యార్థులకు శ్రద్ధగా బోధించాలని అన్నారు. 5 వ తరగతి లో వాటర్ లీకేజి ఉందని తెలుపగా వెంటనే రిపేర్ చేయించాలని పంచాయతీ రాజ్ ఏ ఈ కి తెలిపారు. తర్వాత ఆంగన్ వాడి పూర్వ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు.పిల్లల ఎంత మంది అన్నారు 20 మంది పిల్లలు, ఆరుగురు గర్భిణీలు ఉన్నారని తెలిపారు. పిల్లలకు గుడ్లు పెట్టారా అని అడిగారు. అంగన్ వాడి కేంద్రంలో పౌష్టిక ఆహారం అందించాలని,పిల్లల బరువు,ఎత్తు పర్యవేక్షించాలని అన్నారు. కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# కుల సంఘాల పేరుతో భాజపా పార్టీపై ఆరోపణలు చేయడం తగదు

**భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, జిల్లా అధికార ప్రతినిధి బాలవర్ధన్ గౌడ్**



**జడ్చర్ల నియోజకవర్గం, జులై 29,** ప్రజా జ్యోతి బీ ఇతర పార్టీలకు చెందిన కొందరు నేతలు తమ కుల సంఘాలకు సంబంధించిన వారికి మద్దతు పలుకుతూ భాజపా పార్టీపై పలు ఆరోపణలు చేయడం సహేతుకం కాదని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, జిల్లా అధికార ప్రతినిధి బాలవర్ధన్ గౌడ్ అన్నారు. మంగళవారం జడ్చర్ల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల మహబూబ్నగర్ పట్టణంలో జరిగిన భాజపా పార్టీ సమావేశంలో ఘర్షణ జరిగిందని దీనిపై ఇతర పార్టీలకు చెందిన కొందరు వ్యక్తులు అనవసరంగా కలుగజేసుకొని తమ కుల సంఘాల పేరిట ఆరోపణలు చేయడం పూర్తిగా సమంజసం కాదని ఆరోపించారు. గతంలో మహబూబ్నగర్ పట్టణానికి చెందిన మున్నూరు రవి పై ఇతర పార్టీ నేతలు రాజకీయ దురుద్దేశంతో, ఎన్నో భయభ్రాంతులకు గురిచేసి, కేసుల పేరుతో ఇబ్బందులు సృష్టించినప్పుడు ఇదే కుల సంఘాలు ఎక్కడకు వెళ్లాయని విమర్శించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పై విమర్శనాత్మక వ్యాఖ్యలు చేసినప్పుడు ఎందుకు స్పందించలేదని నిలదీశారు. మొన్న మహబూబ్నగర్ పట్టణంలో జరిగిన భాజపా పార్టీ మీటింగులో జరిగిన ఘర్షణలో పార్టీలో పని చేసే వారికి, పనిచేయని వారికి మధ్య మాత్రమే ఘర్షణ జరిగిందని అంతమాత్రానికి కుల సంఘాల పేరు తీసుకురావడం సమంజసం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.బి బాలకృష్ణ, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బాలవర్ధన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రాపోతుల శ్రీనివాస్ గౌడ్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి, అమర్నాథ్ గౌడ్, నవీన్, వెంకట్, కుమార్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ఫోటోజి పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, బాలవర్ధన్ గౌడ్

## బుధవారం గద్వాలకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక




**చిన్నంబావి, జులై 28 (ప్రజా జ్యోతి)** కుల మత రాజకీయాలకు అతీతంగా ఆవిష్కరణలో పాల్గొందాం రండిఈనెల 30న ముచ్చోనిపల్లి గ్రామంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహావిష్కరణజోగులాంబ గద్వాల జిల్లా, గట్టు మండలం, ముచ్చోనిపల్లి గ్రామంలో ఈనెల తేది 30-07-2025 బుధవారం రోజు ఉదయం 11 గంటలకు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరుగును ఈ కార్యక్రమానికి కే టి దొడ్డి మండలంలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, వి ఎహ్ పి ఎస్ దాని అనుబంధ సంఘాలు, ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామికవాదులు, దళిత సంఘాలు వివిధ రాజకీయ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని కోరుచున్నాము. గమనిక: అన్న అనుకున్న సమయానికి వస్తున్నారు ఉద్యమాభి వందనాల తోమాదిగ రిజర్వేషన్ పోరాట సమితివికలాంగుల హక్కుల పోరాట సమితి కే టి దొడ్డి మండలం

## ప్రైవేట్ స్కూల్స్ బస్సులపైన ప్రత్యేక తనిఖీలు చేపట్టిన జోగులాంబ జిల్లా ఆర్టిఏ అధికారులు



**గద్వాల జూలై29(ప్రజా జ్యోతి ప్రతినిధి):**గద్వాల, మల్దకల్ ప్రాంతాలలో సుడిగాలి పర్యటన చేస్తూ, బస్సులను ఆపి తనిఖీలు చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన బస్సులను సీజ్ చేస్తున్న ఆర్టీఏ అధికారులు.స్కూల్ బస్సులు కండిషన్ లేకున్నా, ఫిట్నెస్ లేకుండా మరియు పర్మిషన్ లేకున్నా డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ లేకున్నా రోడ్లపైకి అట్టి వాహనాలు వస్తే అలాగే స్కూల్ బస్ డ్రైవర్లు ఫోన్ మాట్లాడుతూ,డ్రైవింగ్ చేస్తే ఉపేక్షించేదే లేదన్న గద్వాల జిల్లా ఆర్టిఏ అధికారులు.స్కూల్ బస్ తనిఖీలలో భాగంగా విద్యార్థుల యోగక్షేమాలని అడిగి తెలుసుకుంటున్న ఆర్టిఏ అధికారులు రాములు.

## మానవతా దృక్పథంతో ఆర్థిక సాయం - కిషోర్ రెడ్డి



**వెల్దండ (ప్రజా జ్యోతి) జూలై 29:** వెల్దండ మండలం పెద్దాపూర్ కి చెందిన పోలే యాదయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న యాదయ్య మరియు అతని కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కాయతి కిషోర్ రెడ్డి పరామర్శించి, వ్యక్తిగతంగా మూడు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు అందుబాటులో ఉండి, గ్రామాభివృద్ధికి పాటుపడతానన్నారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎమ్మెల్యే, ఎంపి సహకారంతో గ్రామంలో పలుఅభివృద్ధి కార్యక్రమాలను అమలుపరిచే విధంగా, ప్రభుత్వం అమలు చేసే పథకాలు ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకునే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ కొప్పు ఎర్రయ్య, నాయకులు కాటిక అంజయ్య, తక్కళ్ళపల్లి మల్లయ్య, పోలే శ్రీను, కాటిక సహదేవా, పోలే జంగయ్య, కాటిక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి పాలమూరు జిల్లా ఇన్చార్జి కుసుమ కుమార్ కు వినతిపత్రం అందజేత

బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, టిపిసిసి ప్రెసిడెంట్ ఎమ్మెల్సీకీ

నాయకుల పంచాయతీ రాజధానికీ

**గద్వాల (ప్రజా జ్యోతి) జులై 29:** టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కు గౌడ్ కి ఉమ్మడి పాలమూరు జిల్లా ఇన్చార్జి కుసుమ కుమార్ కి వినపత్రం అందజేసిన అనంతరం గద్వాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గద్వాల కాంగ్రేస్ పార్టీనాయకులు, నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశ అంశంపై కూడ అధిష్టానం ఆలోచించాలన్నారు. గద్వాల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నియోజకవర్గంలోని విశ్వాసనీయ పార్టీ కార్యకర్తలపై జరుగుతున్న అన్యాయాన్ని,అక్రమ పోలీసు కేసుల నమోదుపై మీ దృష్టికి తీసుకు వస్తున్నమని వారి ముందు తెలిపారు.ఎన్నో వినతి పత్రాలను సమర్పించినప్పటికీ స్థానిక కార్యకర్తలు చాలా నిరాశతో మరి అసంతృప్తితో ఉన్నారు. ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీ నుండి వచ్చిన ఎమ్మెల్యేకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంపై కాంగ్రెస్ కార్యకర్తలకు అందల్సిన హక్కులు దుర్వినియోగంపై గోడు వెళ్ళబోసుకున్నారు. మేము మీ దృష్టికి తీసుకువస్తున్నమన్నారు కాంగ్రెస్ కార్యకర్తల అసంతృప్తితో ఉన్నారని సంవత్సరాలుగా కాంగ్రేస్ పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే కార్యకర్తలను నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. ప్రధానంగా నామినేటెడ్ పదవులు,ఇందిరమ్మ ఇండ్ల పథకం,ఇందిరమ్మ కమిటీల పదవులు వాస్తవ కాంగ్రెస్ కార్యకర్తలకు కాకుండా ఇతర పార్టీలకు చెందిన వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు.గద్వాల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పార్టీకి చేసిన కృషి సేవలకు తగిన ప్రోటోకాల్ స్థానం ఇవ్వడం లేదనీ రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయడానికి ఉత్సాహంగా ఉన్న కార్యకర్తలకు "బి" ఫారంలు ఇవ్వాలని మేము బలంగా అభ్యర్థిస్తున్నాం అంటూ స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు మరియు ప్రజల మద్దతు చాలా ఉందని.పార్టీని బలపరచగల సామర్థ్యం ఉన్నదనీ కావున పార్టీ ఆమె సేవలను వినియోగించుకుని సముచిత స్థానం



కల్పించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోభావాలను కాపాడాలని కోరారు. పై విషయాలు వేల మందికీ పైగా కాంగ్రెస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం 21 7 2025 నాడు గద్వాల పట్టణం మరియు అన్ని మండలాల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని పై అంశాలపై తీర్మానం చేశారు.దీనినీ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తమ నిరసనకు "చలో గాంధీభవన్ పాదయాత్ర" చేపట్టవలసి వస్తుందనీ ఇట్టి విషయం పై గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికీ రాజకీయ సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి కీ,మరియు గతంలో గౌరవ దీపాదాస్ మున్సీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీకి,మరియు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గౌరవ మీనాక్షి నటరాజన్ కి,గౌరవ డాక్టర్ మల్లు రవి నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు కి ఇన్చార్జి మంత్రివర్యులకి మరియు ఏఐసీసీ సెక్రెటరీ విశ్వనాథంకి తేదీ 25-06- 2025 మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమ కుమార్ కి తేదీ 12-07-2025 నాడు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి, డి.ఆర్.శ్రీధర్,మాచర్ల వెంకటస్వామి గౌడ్, ఎస్.కృష్ణ,డిటిడిసి నర్సింహులు,పాతపాలెం ఆనంద్ గౌడ్,మా భాషా,ప్రకాశ్,పటేల్ శ్రీనివాసులు,రాఘవేంద్ర రెడ్డి తదితరులు ఉన్నారు.

# వైభవంగా నాగుల పంచమి పూజలు





**నాగర్ కర్నూల్ : జులై 29** ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని దేవాలయాల్లో పుట్టల వద్ద మహిళలచే నాగుల పంచమి,గరుడ పంచమిని పురస్కరించుకొని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.వినోబా నగర్ కాలనీలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవల్లి సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి, జంట నాగుల స్వామికి ప్రత్యేకంగా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులచే ఆలయ అర్చకులు నర్వ వెంకటేశ్వర శర్మ శివప్రసాద్ భక్తులచే సామూహిక అభిషేక పూజలు చేయించారు.ఓం నగర్ కాలనీలోని పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో మాడభూషి అజయ్ కుమార్ శర్మ భక్తులచే సామూహిక పంచామృత అభిషేకాలతో పాటు విశేష పూజలు నిర్వహించి,దేవాలయం వెనుక భాగంలో గల పుట్టల వద్ద మహిళలు ప్రత్యేకంగా పూజలు చేశారు. రామాలయంలో అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ జంటనాగుల స్వామి వారికి భక్తులచే సామూహిక అభిషేకాలు, అష్టోత్తరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రావణమాసం శుక్ల చవితి,పంచమి తిథులలో జంట నాగుల స్వామి వారికి పూజలు చేయడం వలన విశేష ఫలితం ఉంటుందని,కాలసర్ప దోషము, జన్మ రీత్యా, గోచార రీత్యా ఉన్నవారికి శాంతించడానికి ఉపకరిస్తుందన్నారు. జంట నాగుల స్వామికి పూజలు చేయడం వల్ల కళ్యాణము, సుసంతానం, విశేష ఐశ్వర్యం, జ్ఞానం ప్రాప్తిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని మహిళా భక్తులు విడుదలవారీగా పుట్టల వద్ద, దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దీప దూప నైవేద్యాలు సమర్పణ చేశారు.మహిళలు,చిన్నారులు పాల్గొన్నారు.

## ఆగస్టు 2న చలో కోడంగల్

:వికలాంగుల హక్కుల పోరాట సమితి

ఆగస్టు 2న వికలాగుల,చేయూత పెన్షన్ దారుల మహాసభను విజయవంతం చేయాలి




**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూలై** 27:నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో రాష్ట్ర వికలాంగుల సంఘ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలలు గడుస్తున్న వికలాంగులకు రూ.6000 మరియు వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు వివిధ రకాల చేయూత పెన్షన్ దారులకు రూ.4000 పెన్షన్ పెంచుతామని ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆగస్టు 13న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వికలాంగుల మహా గర్జన సభ జరుగుతుంది.దీనిని విజయవంతం చేయాలని పర్యటనలో భాగంగా ఆగస్టు 2న కోడంగల్ కు మందకృష్ణ మాదిగ వస్తున్నారు.కాబట్టి మద్దూరు మండలంలోని వికలాంగులు,చేయూత పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కళ్ల జగ్గయ్య, ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీ, మద్దూరు మండల ఎంఆర్పిఎస్ నాయకులు ప్రభుదాస్,రాములు మహిళా నాయకురాలు ఉమెరా బేగం,మండల వికలాంగుల సంఘం నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## స్థానిక ఎలక్షన్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీ చిన్నంబావి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్




**29 7 2025** ప్రజా జ్యోతి వనపర్తి జిల్లా చిన్నంబావి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే బీ రం హర్షవర్ధన్ రెడ్డి పై విరుచుకుపడి మాట్లాడినారు చంద్రశేఖర్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ నిన్న జరిగిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు పై అనేక వ్యాఖ్యలు చేస్తూ మాట్లాడాలని అన్నారు రాబోయే స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాల్లో గెలుస్తుందని చంద్రశేఖర్ ధీమా వ్యక్తం చేశారు బిఆర్ఎస్ బిజెపి పార్టీ చీకటి ఒప్పందం ప్రజలకు తెలుసని అభ్యర్థి ఎవరో తెలియని కూటమిలో అభిలాష్ రావు కి ఆశ ఎక్కువ అనుకూలత తక్కువ అని హర్షవర్ధన్ రెడ్డి మాయ మాటలతో ప్రజలను ఐదు సంవత్సరాలు ముంచారని అన్నారు హర్షవర్ధన్ రెడ్డి గోపాల్ దీన్నే లింకు కెనాల్ పూర్తి చేస్తారని బీరం బీరాలు పలికారు .కానీ ఐదు సంవత్సరాలు కాలవ్యాపన చేస్తూ పబ్బం గడపాలని వ్యాఖ్యానించారు లక్ష్మీ పల్లి శ్రీధర్ రెడ్డి హత్య కేసులో ప్రధాన సూత్రధారి ఎవరో ప్రజలకు తెలుసని అన్నారు చిన్నంబావి మండల కేంద్రంలో అన్ని సమస్యలపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు విసిరారు.

# వన మహోత్సవ లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలి

కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ జూలై 29 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలను నాటేందుకు నిర్దేశించిన లక్ష్యాలను చేరేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరం నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తో కలిసి ఎంపిడిఓ లు, ఎం.పి.ఓ లతోడి.పి.ఎం., ఏ పి.ఎం.లు, సంబంధిత అధికారులతో నిర్వహించిన వెబెక్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గుంతలను నిర్దేశించిన లక్ష్యం ప్రకారం తీయాలని, వచ్చే వారంలోపు మొక్కలు నాటడం పూర్తి చేయాలని. మండలంలోని ఒక పాఠశాలను ఎంపీడీవోలు ఎంపిక చేసుకొని అక్కడ న్యూట్రి గార్డెన్ కోసం నిర్దేశించిన మొక్కలను నాటాలని, న్యూట్రి గార్డెన్ మోడల్ స్కూల్ గా పాఠశాలను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ప్రొసీడింగ్స్ వచ్చిన వారు మార్క్ ఔట్ చేసుకునేలా చూడాలని, ప్రొసీడింగ్స్ వచ్చి, నిర్మాణం చేపట్టని వారితో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని, ఆ సమావేశంలో వారికి నిర్మాణం చేపట్టకుంటే వేరే వాళ్ళకి కేటాయిస్తామని వారికి తెలియజేయాలని, ఇందిరమ్మ ఇల్లు కట్టేందుకు మేస్త్రి చార్జెస్ ఎక్కువ లేకుండా మండల స్థాయి లో ప్రైస్ రెగ్యులేషన్ కమిటీ ఏర్పాటు చేసుకుని చర్చించాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తిచేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం అర్హత ఉన్న వారై ఉండి వారి వద్ద ఇందిరమ్మ ఇల్లు కట్టేందుకు డబ్బులు లేకపోతే వారికి బ్యాంకు నుండి లేదా లోన్లు వచ్చేలా చూడాలని కలెక్టర్ అన్నారు. గ్రామాల్లో చెత్త



సేకరణ, డ్రైన్స్ శుభ్రపరిచుట వంటివి ఎప్పటికప్పుడు సమయం ప్రకారం చేయాలని అన్నారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ వంటివి రాకుండా చర్యలు తీసుకోవాలని, చెత్త, నీరు నిలవకుండా చూడాలని అన్నారు. వర్షం ఎప్పుడు వస్తుందో తెలిపే ఫోర్ క్యాస్ట్ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, చెరువులో నీరు నిండి ఎటువంటి ప్రమాదాలు కానీ, ఇండ్ల లోపలికి రావడం వంటివి జరగకుండా పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలని, పెచ్చులు ఊడి పడిపోయేందుకు సిద్ధంగా వున్న ఇండ్లు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను గుర్తించి వెంటనే వేరే చోటుకి తరలించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మండలంలో, గ్రామంలో వేలాడుతున్న విద్యుత్ వైర్లు, వంగిన విద్యుత్ స్తంభాలు, ప్రమాదకరంగా వున్న ట్రాన్స్ఫార్మర్లను సరి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో లో డిఆర్డిఓ నరసింహులు, డిపిఓ పార్థసారథి, ఎంపిడిఓ లు, ఏపీఎంలు, డిపిఎంలు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆలయ 9వ వార్షికోత్సవం..



**దేవరకద్ర జూలై 29 ప్రజాజ్యోతి** మండల కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయము బుధవారము 9వ వార్షికోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షులు కన్నయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయాన్ని రంగురంగులతో దీపాలతో అలంకరణ చేశారు. ఉదయము గణపతి పుణ్యావచనము నవగ్రహ పూజలు అమ్మవారికి అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. వార్షికోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. వచ్చిన భక్తులకు కూడా ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## వంగూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 31న స్పాట్ కౌన్సిలింగ్



**(ప్రజా జ్యోతి )వంగూర్ జూలై 29** వంగూరు సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల యందు ఇంటర్మీడియట్ లో గ్రూపులో మిగిలిపోయిన సీట్లకు ఈ నెల 31న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ఎస్సీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ అశ్విని తెలిపారు. మెరిట్ ప్రకారం అడ్మిషన్ ఇవ్వబడును. విద్యార్థులు ఈనెల 31వ తేదీన ఉదయం 9 గంటల నుండి 1:00 గంట వరకు వంగూరు సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల యందు పేరు నమోదు చేసుకోగలరు. విద్యార్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో వచ్చి స్పాట్ అడ్మిషన్లు పొందగలరు.

# నాగర్ కర్నూల్ జిల్లా పిడి,పిఈటి నూతన కమిటీ ఎన్నిక

**నాగర్ కర్నూల్ : జులై 29 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా పిడీ – పి.ఇ.టి నూతన కార్యవర్గన్ని ఎన్నుకున్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా పి.డి–పి.ఇ.టి కార్యావర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎస్.నిరంజన్ యాదవ్,ప్రధాన కార్యదర్శిగా సామ రమేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎం.పాండు,మహిళా అధ్యక్షురాలిగా స్వరూప, ప్రధాన కార్యదర్శిగా అరుణలను ఎన్నుకున్నారు. అదేవిదంగా జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీగా పురం చందు,కోశాధికారిగా నరేందర్ ను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు జిల్లా విద్యాధికారి ఏ. రమేష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి వ్యాయామ ఉపాధ్యాయులు పాఠశాల స్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయవలసిందిగా కోరారు.ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు నిరంజన్,ప్రధాన కార్యదర్శి సాబీర్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ గౌడ్,ఎలక్షన్ అధికారి పాల్గొన్నారు.వ్యాయామ ఉపాధ్యాయుల



పట్ల తమ సంఘం అన్నివేళలా అందుబాటులో ఉండి సమస్య పట్ల స్పందించి పనిచేస్తామని, వ్యాయామ ఉపాధ్యాయులకు హామీని ఇచ్చారు. ఈ సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు మల్లయ్య, నాగేశ్వర్, వెంకటేష్, జగన్, సూర్యనారాయణ, రమేష్, వెంకటయ్య, సత్యనారాయణ, సరోజ, అనిత, లక్ష్మి, సంధ్యారాణి, భారతి, వెన్నెల, అశోక్, విజయ్ కుమార్, సుభాషిని, ప్రకాష్, పద్మ,అనిత, విజయ్, మల్లేష్ భాస్కర్ పాల్గొన్నారు.

## పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ

-శ్రీశైలం డ్యామ్ ఆరు గేట్లు ఎత్తివేత



**నాగర్ కర్నూల్ : జులై 29 ప్రజా జ్యోతి** ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది.సోమవారం రాత్రి ఐదు గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదలుతున్నారు. ప్రవహం పెరగడంతో మంగళవారం కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ ఆహ్లాదాన్ని పంచుతుంది. దిగువన ఉన్న నాగార్జున సాగర్ కు 1,62,942 క్యూసెక్కుల నీరు చేరుతుందని శ్రీశైలం ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన తీన్మార్ మల్లన్న టీం

**నాగర్ కర్నూల్ : జులై 29 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలను తీన్మార్ మల్లన్న టీం సభ్యులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పరశురాం పాఠశాలలోని వంటగదిని, ఆహార పదార్థాలు నిల్వ చేసే విధానం, వంట చేసే పరికరాలను, బియ్యం, కూరగాయలు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి, వంట చేసే సిబ్బందితో పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం పాఠశాలలో ఆహారం తయారు చేస్తున్నారా అని వివరాలు తీసుకున్నారు. పాఠశాలలో నీటి సమస్య తీవ్రంగా ఉందని, నీరు తాగాలంటే బయటకు వెళ్లి తాగాల్సి వస్తుందని విద్యార్థులు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం



విద్యార్థులతో కలిసి టీం సభ్యులు భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు,శివ,సల్మాన్ ఖాన్, వసీం, రాజు, దేవ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్దే ప్రభుత్వం లక్ష్యం



ప్రభుత్వ పథకాలు మహిళల పేర్లతో అమలు

నారాయణపేట,మక్తల్ నాకు రెండు కళ్ళు:రాష్ట్ర పశుసంవర్ధక,డైరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జులై29:మహిళల** ఆర్థిక అభివృద్దే ప్రభుత్వం లక్ష్యమని, అందుకే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పథకాలన్నీ (గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, కళ్యాణ లక్ష్మి, షాదీముబాకర్) మహిళల పేర్లతోనే అమలు చేస్తున్నారని రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబాలు, ఊర్లు, జిల్లా, రాష్ట్ర అభివృద్ధికి దోహదం అవుతాయన్నారు. ఒక పెద్ద కుటుంబంలో ఎప్పటికైనా అన్నదమ్ములు భాగ పరిష్కారం చేసుకున్నట్లే ఉమ్మడి మక్తల్ నియోజకవర్గంలో ఉన్న మక్తల్, నారాయణ పేట 2009 లో విడిపోయి రెండు నియోజకవర్గాలుగా ఏర్పాటు అయ్యాయని, అయినా మక్తల్, నారాయణపేట వేరు కాదని, నారాయణపేట, మక్తల్ తనకు రెండు కళ్ళు అని మంత్రి స్పష్టం చేశారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రానికి మంత్రి హోదాలో తొలిసారిగా వచ్చిన ఆయన ఇక్కడి ఎస్.ఆర్.( పోలేపల్లి ఫంక్షన్ హాల్ ) గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి తో కలిసి నారాయణ పేట మండలం, పట్టణానికి చెందిన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... రాష్ట్ర ప్రభుత్వం మహిళల ప్రగతికి పెద్దపీట వేసిందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ కొన్నేళ్ళ కల అని, ప్రజల అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం ఉండాలని, అందులో రేషన్ కార్డులు అనేవి చాలా చిన్నదని, రేషన్ కార్డులు లేక, కొత్త పేర్లు నమోదు కాక నిరుపేదలు సతమతమైనా పదేళ్ళలో గత ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. కానీ మీరు ఓట్లు వేసి గెలిపించిన, మీరు ఎనుకున్న ఈ ప్రజా ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు అర్హులందరికీ వచ్చాయన్నారు. నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి డాక్టరై , తొలిసారిగా ఎమ్మెల్యే గా ఎన్నిక అయిందని, కానీ సీఎం రేవంత్ రెడ్డి, తాను ముందు నుంచి ప్రజా జీవితంలోనే ఉన్నామని, ఈ రోజు తాను, డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి ఇక్కడ మాట్లాడటానికి కారణం ప్రజలే అన్నారు. మేము ఎప్పుడూ మీ సేవకులమే అని అన్నారు. తాను సామాన్యమైన జీవితాన్నే గడపాలని కోరుకుంటానని మంత్రి చెప్పారు. పవర్ పోతే ఈ హంగు ఆర్భాటాలు ఏమీ ఉండవని అన్నారు. తమ ప్రజా ప్రభుత్వంలో 6 గ్యారెంటీలను ఇచ్చిన హామీ ప్రకారం అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అంటే కానీ తమ ప్రభుత్వం వరి అంటే ఉరి కాదని సిరి అని చెప్పి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వరికి గిట్టుబాటు ధర 2350 ఇవ్వడంతో పాటు సన్న రకం వరికి క్వింటాకు అదనంగా 500 బోనస్ ఇస్తోందన్నారు. అంతేకాకుండా రైతులు పండించిన వరిని బోనస్ ఇచ్చి మరి



కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయకుండా ఇక్కడే బియ్యం చేసి పౌరసరఫరాల శాఖ చౌక ధర దుకాణాల ద్వారా నిరుపేదలకు ఒకరికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని, ఈ ఘనత ప్రజా ప్రభుత్వాని కే దక్కుతుందన్నారు. అప్పట్లో ఏ దసరా ఉగాది దీపావళి, రంజాన్, బక్రీద్, క్రిస్మస్ పండగలకు మాత్రమే పేదల ఇంట్లో సోనా అన్నం తినే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ప్రతి నిరుపేద ఆకలిని సన్న బియ్యంతో వండిన అన్నంతో తీరుస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తున్న ఉచిత బస్ ప్రయాణంపై ప్రతిపక్షం దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మహిళలకు గౌరవం వద్దా? వంద రూపాయలకు మహిళలు చేయి చాచాలా అని అన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తూ ఆ బిల్లులను ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. ప్రతిపక్షాల కు వేరే పని లేదని, ఇటీవలే మాజీ మంత్రి ,మాజీ ఎమ్మెల్యేలు జూరాల డ్యాం కూలిపోతుందని ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి తప్పుదోవ పట్టించారని, కానీ నిజానికి 2009 లో 11 లక్షల క్యూసెక్కుల నీళ్ళు వస్తేనే డ్యాం చెక్కుచెదరలేదని, కేవలం లక్ష క్యూసెక్కుల నీటికే కూలిపోతోందని ప్రతిపక్షాలు ప్రచారం చేయడానికి మంత్రి తప్పు పట్టారు. గతంలో వ్యవసాయ పెట్టుబడికి అప్పులు చేసేవారని, ఇప్పుడు రైతులకు ప్రభుత్వం 250 కోట్ల రుణమాఫీ చేసిందని ఆయన తెలిపారు. ఈ 18 నెలల్లో నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశావని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డిని అడిగితే పెద్ద జాబితా రాసి ఇచ్చిందని చెప్పారు. పూర్తిగా గుట్టల ప్రాంతమైన నారాయణ పేట పచ్చగా ఉండాలని ఈ జిల్లా వాసి రేవంత్ రెడ్డి సీఎం కావడంతో జీవో 69 ద్వారా 4500 కోట్లతో మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేశారని,రాబోయే కాలంలో నారాయణపేట మరో తూర్పు,పశ్చిమ గోదావరి అవుతుందని మంత్రి పేర్కొన్నారు. నారాయణపేట ప్రగతి పథంలో నడుస్తోందన్నారు.కానీ ఈ ఎత్తిపోతల పథకాన్ని కూడా ప్రతిపక్షం అడ్డుకుంటుందని, మక్తల్ నుంచి నీళ్ల వెళ్లే ఊరుకోమని ప్రకటనలు చేస్తున్నారని, ఆ మాటకొస్తే ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి నీళ్లు వదలక పోతే మన పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. దాదాపు లక్షా 25 వేల ఎకరాలకు సాగు నీరు అందించే ఈ ఎత్తిపోతల పథకం వేరే ఎవరు సీఎం అయినా సాధ్యం అయ్యేది కాదని ఆయన తెలిపారు. ఇదో బృహత్తరమైన ఆలోచన అని మనం సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలపాలి అన్నారు. ముఖ్యంగా మక్తల్ నారాయణపేట కోడంగల్ ప్రజలు ఆలోచించాలి అన్నారు. ప్రతిపక్షాలు నిజం తెలుసుకోవాలని, ఒకరి మనోభావాలు దెబ్బ తీసే విధంగా మాట్లాడవద్దన్నారు. ఈ మధ్య సీఎం, మంత్రులను తిట్టడం వారికి చాలా సులువు అయిందన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ అంటూ ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, తాము నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను 175 కోట్లతో పార్టీలకు అతీతంగా, ఎక్కడా అవినీతికి తావు లేకుండా నిర్మించి ఇస్తున్నామన్నారు. నారాయణ పేట నియోజకవర్గంలో మొదటి విడతగా 3500 మంజూరు చేశామని, వీటిని తొందరగా పూర్తిచేస్తే అదనంగా మరో 3500 ఇండ్లను మంజూరు చేయించే బాధ్యత తనది అని మంత్రి భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను ఇప్పించే బాధ్యత తనది అన్నారు.



రూ. 200 కోట్లతో నారాయణపేటకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయిందని చెప్పారు. మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, ఎంసీ హెచ్ వచ్చాయని, రాష్ట్రంలోనే మహిళలకు ఇచ్చిన మొదటి పెట్రోల్ పంపు నారాయణపేట లోనే ఉందన్నారు. 18 నెలలో ఈ నియోజకవర్గానికి ఎన్నో సబ్ స్టేషన్లు మంజూరు అయ్యాయన్నారు. 160 కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చామన్నారు. తమ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పం తీసుకున్నదని తెలిపారు.మహిళలు ఆర్థికంగా బాగుంట తమ పిల్లలకు మంచి చదువులు చెప్పించేందుకు తల్లులు తాపత్రయ పడతారన్నారు.తాను మంత్రి అయ్యాక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి ఫోన్ చేసి అభివృద్ధి పనులు అడిగిందని, తాను మాత్రం తన ఛాంబర్ లో తన పక్కనే కుర్చీ వేసుకుని కూర్చోమని చెప్పానని,తాతా నర్సిరెడ్డి పేరు నిలబెట్టాలని ఆయన ఎమ్మెల్యే కు సూచించారు. తాను తిరిగిన ఊరు ఇదని,ఇక్కడి గొడుగు గేరిలోని అమ్మమ్మ పోషల్ శివమ్మ ఇంట్లో ఉన్నానని, మక్తల్ లో సినిమా టాకీస్ లేని సమయంలో సైకిల్ పై నారాయణ పేటకు వచ్చి ఇక్కడి బాలాజీ టాకీస్ లో సినిమా చూశానని ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి తన చిన్ననాటి,కళాశాల నాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. నారాయణపేట కు న్యాయం చేయడం తన ధర్మం అన్నారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. ప్రతి మండలంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోందని, కొత్త కార్డుల ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని, అర్హులైన వారు మీ సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకుంటే కొత్త కార్డులు వస్తాయని తెలిపారు. సీఎం ఏప్రిల్ నెలలో ప్రారంభించిన సన్న బియ్యం కార్యక్రమానికి క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని ఆమె చెప్పారు. జిల్లాలో రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం , బిల్లుల చెల్లింపు వేగంగా కొనసాగుతోందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి మాట్లాడుతూ... పార్టీ అధికారంలో లేనప్పటి నుంచి తన నాన్న చిట్టెం వెంకటేశ్వర రెడ్డి కి మంత్రి వాకిటి శ్రీహరి తో మంచి సత్సంబంధాలు ఉండేవని తెలిపారు. ఈ రోజు మంత్రి పదవిలో బాబాయ్ శ్రీహరిని చూస్తే తనకు గర్వంగా ఉందన్నారు. తన శాఖల్లో ఏం అవసరం ఉన్నా , ఏం అడిగినా నారాయణపేటకు ఇవ్వాలని ఆమె కోరారు. నిరుపేదల ఎన్నో ఏళ్ల రేషన్ కార్డులు కల కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిందని, కొత్త కార్డుల అందుకున్న వారందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు. తాను ఎన్నికల ప్రచారంలో తిరిగే సమయంలో చాలా మంది రేషన్ కార్డులు, ఇండ్ల గురించే అడిగారని, ఈ ప్రభుత్వంలో ఆ రెండింటితో పాటు ఇతర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. వచ్చిన 3500 ఇండ్లలో ఒక్క నారాయణ పేట కే 900 ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు.వచ్చిన వాటి గురించి ఎవ్వరూ చెప్పరని,రాని వాటి గురించే చెప్తారన్నారు.తాను సేవకురాలిగా పని చేసి వచ్చే మూడేళ్ల లో ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్ , మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, ఆర్డీఓ రామచందర్ నాయక్, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతు కుమార్,సివిల్ సప్లై అధికారి బాలరాజు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఊహించని విధంగా నర్వ మండలాన్ని అభివృద్ధి చేస్తా.





## అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి
## ఎన్ని అడ్డంకులు ఎదురైనా అభివృద్ధిని ఆపము
### తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి

**నర్వ జులై 29 ( ప్రజా జ్యోతి )** ఊహించని విధంగా నర్వ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు, మంగళవారం నర్వ మండల కేంద్రంతో పాటు జగన్ పల్లె గ్రామాలకు మంజూరైన వీటి రోడ్డు పనులకు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రారంభించారు, అనంతరం ఏర్పాటుచేసిన మీటింగులో ఆయన మాట్లాడుతూ, గత పది ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం మండలానికి ఒరగబెట్టింది ఏమీ లేదని, తాము ఎమ్మెల్యే అయిన 18 నెలలలోనే మండలంలోని ఆయా గ్రామాలకు రహదారులు, విద్య వైద్య రంగాలలో ఎంతో అభివృద్ధి చేశామన్నారు, పదేళ్లపాటు ఇవ్వని రేషన్ కార్డులను ప్రస్తుతం తమయాములో అందించామని అన్నారు, తమాయములో మండలంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక జరుగుతున్న పనులకు కొందరు కేంద్రంలోని ప్రధాన రహదారి అయిన రాంపూర్ గేట్ వరకు నాలుగున్నర కోట్ల నిధులతో 7 కిలోమీటర్ల మేర డబుల్ బీటీ రోడ్డుకు ఈ రోజే భూమి పూజ చేశాము పనులు కూడా త్వరలోనే మొదలు అవుతాయని ఆయన తెలిపారు, ఇదేవిధంగా మూడు కోట్ల నిధులతో నర్వ నుండి జగనపల్లి ఐదు కిలోమీటర్ల వరకు బీటీ రోడ్డుకు పనులు ప్రారంభించామన్నారు, ఇప్పటికీ మండలంలోని ఆ గ్రామాల్లో 282మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ ధృవపాత్రాలను పంపిణీ చేశామన్నారు, అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని త్వరగా పూర్తి చేయాలని కోరారు, మొదటి విడతలో ఎంత త్వరగా పూర్తి చేసుకుంటే ఆ రెండవ విడత మూడవ విడతలో అవసరమైన లబ్ధిదారులకు అందరికి ఇండ్లు ఇస్తానని హామీ ఇచ్చారు, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ లన్ని కూడా దశలవారీగా అమలుపరుస్తున్నది అని ప్రజలకు వివరించారు, తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఆయాములో 18 నెలలలోనే నియోజకవర్గానికి ఒక వంద కోట్ల 33 లక్షల నిధులను అభివృద్ధి కోసం తెచ్చానని ఆయన చెప్పారు, గత ప్రభుత్వ ఎమ్మెల్యే కనీసం 10 కోట్ల రూపాయలతో కూడా అభివృద్ధి పనులను చేయలేదని ఎద్దేవ చేశారు, ఎవరు ఏమనుకున్నా తమ పాలన ఇంకా మూడున్నర సంవత్సరాల లో నియోజకవర్గ మండలాల వారీగా అనుకున్న పనులన్నీ చేసి చూపిస్తానని తెలిపారు, రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రజలు టిఆర్ఎస్ అండ్ బిజెపి నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మకుండా అభివృద్ధిని గుర్తించి మరోసారి మాకు ఓటుతో మద్దతు తెలపాలని కోరారు, ఈ కార్యక్రమాలలో ఆర్ అండ్ బి అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, మండల తాసిల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, ఏవో అఖిల రెడ్డి, హౌసింగ్ డిఈ అరవిందు,ఏ ఈ వినయ్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బి స్వామి చెన్నయ్య సాగర్, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ జగన్ మోహన్ రెడ్డి, దంతరపల్ల కృష్ణారెడ్డి, జగదభిరామరెడ్డి, నాగన్న గారు శ్రీనివాసరెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, శరణప్ప, సద్దాల ఆంజనేయ రెడ్డి, అశోక్ గౌడ్, మండలాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అంటువ్యాధులు నివారణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి





### -జిల్లా వైధ్యాకారిని డాక్టర్ కె.వి.స్వరాజ్యలక్ష్మి

**నాగర్ కర్నూల్ : జులై 29 ప్రజా జ్యోతి** అంటు వ్యాద్దుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా బైధ్యాధికారి కే.వి.స్వరాజ్య లక్ష్మి అన్నారు. మంగళవారం పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అంటువ్యాధుల నివారణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యాధికారికి మరియు పర్యవేక్షణ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల వివరాలను,వారు ఏ సమస్యలతో వస్తున్నారని వివరాలు అడిగి హాజరు పట్టికను,గర్భవతుల పరీక్షలు,మందుల నిలువ,ల్యాబ్లో నిర్వహించే పరీక్షల రికార్డులను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి మందుల నిల్వ గదిని,ల్యాబ్ ను తనిఖీ చేశారు.గ్రామాలలో క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి పాఠశాలల్లో సహాయక బృందాలతతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని. జ్వరం కేసులు ఎక్కువగా నమోదైన గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే చేయాలని,మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, పంచాయతీ సెక్రెటరీ సహకారంతో దోమల పెరుగుదలను అరికట్టాలని, గ్రామాలలో నీరు నిలవకుండా చేసి అవసరమైన చోట ఆయిల్ బాల్స్ వేయాలని ప్రతి శుక్రవారం దోమల నివారణకు డ్రై డే నిర్వహించాలన్నారు. ఇతర శాఖలు,ప్రజ సహకారం తీసుకోవాలని క్షేత్ర స్థాయి సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీకాకరణ అధికారి డాక్టర్.రవికుమార్, వైద్యాధికారి డాక్టర్.ప్రియాంక,డిపిఓ రేనయ్య,ఎం పి హెచ్ ఇ ఓ రాజేష్,నర్స్ ఎల్సిదాయా,సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత ఆపరేషన్లను సద్వినియోగం చేసుకోండి



### -ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ

**నాగర్ కర్నూల్ : జులై 29 ప్రజా జ్యోతి** అచ్చంపేటలోని ఏరియా ఆసుపత్రిలో ఆగస్టు 6 నుంచి నిర్వహించే ఉచిత ఆపరేషన్ల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గుండె,మెదడు ఆపరేషన్లు మినహాయించి ప్రతి ఆపరేషన్ చేయడం జరుగుతుందని గతంలోనూ రెండుసార్లు విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని చేశామని పేర్కొన్నారు. గతంలో 1,236 మంది అవకాశాన్ని వినియోగించుకున్నారని చెప్పారు.

# నర్వలో నాగ పంచమి పూజలు



**నర్వ జులై 29 ( ప్రజాజ్యోతి )** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంతో పాటు. ఆయా గ్రామాలలో, మంగళవారం నాగుల చవితి సందర్భంగా మహిళలు నాగపంచమి ఉత్సవాలను జరుపుకున్నారు ఈ సందర్భంగా నర్వ లంకాల పాతర్ చెడు, ఉందే కోడు, రాయికోడు, పాతర్చెడ్, పెద్దకాడుమూరు, తదితర గ్రామాలలోని ప్రజలు నాగదేవతలకు పాలు పూలు నైవేద్యా లను సమర్పించుకున్నారు, ఇండ్లలో తీపి వంటలు చేసుకుని నాగుల చవితి ఉత్సవాలను జరుపుకున్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

### -ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ (టౌన్) జులై 29 ప్రజా జ్యోతి** అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇల్లి మంజూరు అవుతుందని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలో ని 15వ, కు సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ పాలకులు పేద ప్రజల సమస్యలను పట్టించుకోలేదని,నేటి కాంగ్రెస్ ప్రజా పాలనలో పేద ప్రజల సమస్యలే పరిష్కారం దిశగా ముందుకు వెళుతుందని ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పేదప్రజలకు ఇళ్ల పట్టాల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఇల్లు నిర్మించిన అనంతరం ఇందిరమ్మ మీ ఇళ్లలోనే మీ ఆహ్వానం మేరకు ప్రజా ప్రభుత్వం ఇచ్చే సన్నబియ్యంతో మీ ఇంట్లోనే భోజనం చేసి వస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలోమండల అధ్యక్షులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కిచెన్ గార్డెన్స్ తో పర్యావరణం పై అవగాహన పెరుగుతుంది





డిఇఓ.. రమేష్ కుమార్

నాగర్ కర్నూల్ : జులై 29 ప్రజా జ్యోతి కిచెన్ గార్డెన్స్ తో పర్యావరణం పై అవగాహన పెరుగుతుందని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు.బుధవారం నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని ఎండబెట్ల గ్రామం ప్రాథమిక ఉన్నత ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం,చదువు అత్యంత ప్రాధాన్యమైనవని పాఠశాల వసతులు, భోజననాణ్యత విషయంలో వ్యత్యాసం రావొద్దని పాఠశాలలో వసతులు,వంట గదిని పరిశీలించి మెనూ పక్కాగా అమలు చేయాలని,విద్యార్థుల నుంచి భోజన నాణ్యతపై ఫీడ్‌బ్యాక్ తీసుకుని వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెనూ పక్కాగా అమలు చేయాలన్నారు.ఉపాధ్యాయుల హాజరును పరిశీలించి,అధికారులు నిరంతరం ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని ఏదేని లోపం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని,విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన కిచెన్ గార్డెన్ ను పరిశీలించి,పండిస్తున్న ఆకుకూరలు, కూరగాయల మొక్కలను పరిశీలించి పాఠశాల ఉపాధ్యాయులను అభినందించి కిచెన్ గార్డెన్ ఏర్పాటువల్ల విద్యార్థి దశ నుంచే పర్యావరణ అవగాహన,మొక్కల పెరుగుదల,నేల ఆరోగ్యం, పర్యావరణ వ్యవస్థల గురించి నేర్చుకోవడంతో పాటు ప్రకృతి పట్ల గౌరవం మరియు బాధ్యతను పెంపొందించడానికి సహాయపడుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రాథమిక,ఉన్నత పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని, అందరూ మండల విద్యాధికారులకు డిఇఓ రమేష్ కుమార్ సూచించారు. డి ఈ ఓ వెంట కార్యాలయ పర్యవేక్షకురాలు సుజాత,ఇన్చార్జి ఏయంఓ కిరణ్ కుమార్,ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉన్నారు.

# విద్యార్థి ఎదుగుదలకు విద్య అత్యంత కీలకం





-ప్రభుత్వం విద్యకే అధిక ప్రాధాన్యత

-ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ : ( టౌన్ )జులై 29 ప్రజా జ్యోతి విద్యార్థి ఎదుగుదలకు విద్య చాలా ముఖ్యమని విద్య అనేది కేవలం చదువుకోవడం మాత్రమే కాదని,అది వ్యక్తిగత ఎదుగుదల, నైపుణ్యాల అభివృద్ధికి సమాజంలో ఒక మంచి పౌరుడిగా మారడానికి అవసరమైన జ్ఞానమని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు.మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉత్తమ పీఎం శ్రీ పాఠశాలలగా ఎంపికైన సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇస్తుందని,అందులో భాగంగానే నాగర్ కర్నూల్ ను విద్యా హబ్ గా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. నాగర్ కర్నూల్ లో ఇప్పటికే మెడికల్ కళాశాల ఉందని, రానున్న రోజుల్లో ఇంజనీరింగ్ కళాశాలను జిల్లా కేంద్రంలో నెలకొల్పటానికి కృషి చేస్తానని,జిల్లాలో అత్యధికంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు పీఎం శ్రీ పథకం ద్వారా లబ్ధిపొందేలా విద్యాశాఖ కృషి చేయాలన్నారు.ఈ పాఠశాలలో చదువుకున్న పలువురు విద్యార్థులు తాను అమెరికాలో పర్యటించినప్పుడు తనకు కలిశారని ఉన్నత స్థితిలో ఉన్నారని,మీరు కూడా ఉన్నత చదువు చదివి వివిధ రంగాల్లో ప్రతిభ చూపి ఉన్నత స్థితిలోకి రావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో,కళాశాలల్లో వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయుల నియామకం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పనిచేస్తే,అది విద్యార్థుల ఫలితాలను మెరుగుపర్చి పాఠశాలలో సానుకూల విద్యా వాతావరణాన్ని సృష్టిస్తుందని, విద్యార్థులు ఉపాధ్యాయులు మంచి సంబంధాలు కలిగి ఉంటే పాఠశాల మంచి పొందుతుందన్నారు. తాను పాఠశాల కూచినప్పుడు స్వాగతం పలికిన విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ నిర్వర్తించిన తీరుతనంతో ఆకట్టుకుందని తెలిపారు. అనంతరం డి.ఇ.ఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 27 పిఎం శ్రీ పాఠశాలలు ఉన్నాయని,మరిన్ని పాఠశాలల ఎంపికకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నతికి చేరెందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లత, ఎమ్ఈఓ భాస్కర్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ వాల్మీకి మహర్షి బోయ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



చిన్నంబావి, జులై 28 (ప్రజా జ్యోతి) నేడు కొల్లాపూర్ పట్టణంలోని మహబూబ్ ఫంక్షన్ హాల్ లో కొల్లాపూర్ నియోజకవర్గంలోని వాల్మీకులు సమావేశమై ముందుగా శ్రీశ్రీశ్రీ వాల్మీకి మహర్షి యొక్క చిత్రపటానికి పూలమాల వేసి పూజా కార్యక్రమం అనంతరం మహబూబ్ ఫంక్షన్ హాల్ నుండి ర్యాలీగా తరలి వెళ్లి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం వాల్మీకి బోయ సంఘం తాజా మాజీ ప్రజాప్రతినిధులు, గౌరవ పెద్దలు మాట్లాడుతూ గతంలో 1956 కంటే ముందు వాల్మీకి బోయలు లుగా ఉంటే అప్పటి ప్రభుత్వం ఎస్టీ జాబితా నుండి తొలగించి లో చేర్చారన్నారు. నాటి నుండి నేటి వరకు వాల్మీకి బోయలు ఏ కులవృత్తి లేక ఆర్థికంగా వెనుకబడి దీనస్థితిలో ఉన్నారన్నారు. దేశంలోని వాల్మీకులు ఉత్తర భారత దేశంలో ఎస్టీలుగా దక్షిణ భారతదేశంలోని కొన్ని రాష్ట్రాలలో బీసీ లుగా ఉండడం వల్ల రాజకీయ, సామాజిక రంగాలలో వాల్మీకి బోయలు వెనుకబడిపోయారన్నారు. రాజకీయ పార్టీలు బోయలను కేవలం ఎన్నికల ముందు ఎస్టీ జాబితాలో చేరుస్తామని వాగ్దానాలు ఇస్తూ ఎన్నికల తరువాత ఏ రాజకీయ పార్టీలు మాటపై నిలబడలేదన్నారు. కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాల్మీకి బోయలను వెంటనే ఎస్టీ జాబితాలో చేర్చి బోయలకు తగిన న్యాయం చేయకుంటే మా వాల్మీకి బోయల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కనుక నేటి నుంచి వాల్మీకి బోయ జాతి హక్కుల కోసం భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తున్నామన్నారు. అందులో భాగంగా త్వరలోనే వాల్మీకి బోయ సంఘం మండల, గ్రామ కమిటీలను ఎన్నుకుంటామన్నారు. శ్రీ వాల్మీకి మహర్షి బోయ సంఘం కొల్లాపూర్ నియోజక వర్గ నూతన కమిటీ అధ్యక్షులుగా చిన్నంబావి మండలం, పెద్దమారూర్ గ్రామానికి చెందిన "పసుల రాజ్ కుమార్ నాయుడు" గారిని, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కొల్లాపూర్ పట్టణానికి చెందిన "కృష్ణమ నాయుడు" గారిని,ట్రెజర్ గా చిన్నంబావి మండలం గూడెం గ్రామం ఒంటెల సుధాకర్ గారిని లివారితో పాటు ప్రతి మండలం నుండి ఇద్దరిని మిగతా కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గము నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వాల్మీకి బోయ గౌరవ పెద్దలకు, బంధుమిత్రులకు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన పెద్ద మారూర్

చిన్నంబాయి మండలం పెద్ద మారూర్ గ్రామ రైతు వేదికలో వ్యవసాయ సాంకేతికత, పంటల నిర్వహణ, ప్రభుత్వ పథకాలు, మార్కెటింగ్ వ్యవస్థ వంటి అంశాలపై రైతులకు అవగాహన కలిగి ఉండాలని వ్యవసాయ మండల అధికారి ఏవో, మురళీధర్ ఏఈవో, నార్య నాయక్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని, పెద్దమారూర్ గ్రామ రైతులకు అధికారులు రైతు వేదిక నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.